
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 78 హైదరాబాద్ బుధవారం 08 - 11 - 2023 పేజీలు : 05 వెల : 04






## పంతం నెగ్గించుకున్న ఈటల, బండి

తెలంగాణ వీణ , హైదరాబాద్ : రాష్ట్రంలో బీజేపీ నాలుగో విడుత అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. 12 మంది అభ్యర్థులతో కలిపి ఇప్పటివరకు మొత్తం 100 మంది అభ్యర్థుల పేర్లు ఖరారు అయ్యాయి. నాలుగో విడత జాబితాలో వేములవాడ, హుస్నాబాద్‌లలో పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు ఈటల రాజేందర్, బండి సంజయ్ తమ పంతాన్ని నెగ్గించుకున్నట్లు కనిపిస్తోంది. వేములవాడలో తుల ఉమాకు టికెట్ అవ్వాలని ఈటల రాజేందర్ పట్టుబట్టారు. చివరకు ఈటల తన అనుచరురాలు తుల ఉమకు టికెట్ ఇప్పించడంలో విజయం సాధించారు. అటు.. హుస్నాబాద్‌పై బండి సంజయ్ కూడా తన పంతాన్ని నెగ్గించుకున్నారు. హుస్నాబాద్ టికెట్‌ను బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి బండి సంజయ్ బట్టు పట్టి మరీ ఇప్పించుకున్నారు. బీజేపీ టిక్కెట్ తుల ఉమకు దక్కడంపై వేములవాడ బీజేపీలో ముసలం మొదలయ్యింది. క్షేత్రస్థాయిలో పనిచేసినవారిని గుర్తించలేదంటూ పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలాధ్యక్షులందరూ మూకుమ్మడిగా రాజీనామా చేస్తామంటు హెచ్చరికలు జారీ చేశారు. మూడురోజుల్లో టిక్కెట్ మార్చకపోతే కచ్చితంగా రాజీనామాలకు సిద్ధమంటున్నారు. ఇక టిక్కెట్ దక్కని చెన్నమనేని వికాస్ రావు.. తాను బండి సంజయ్ నేతృత్వంలో పని చేస్తానంటున్నారు. టిక్కెట్ దక్కకపోయినా అధిష్ఠానం ఏం చెబితే అది చేసేందుకు, ప్రజాసేవకు సిద్ధంగా ఉన్నట్టు ప్రెస్ మీట్ లో వెల్లడించారు.

# కామారెడ్డి-గజ్వేల్.. బిగ్ ఫైట్ ఎక్కడ?



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు పెద్ద నాయకులు రెండు నియోజకవర్గాల్లో హోరాహోరీగా తలపడనున్నారు. పంతం పట్టిన నాయకులు.. ప్రతిష్ఠాత్మక పోరుకు సిద్ధమయ్యారు. ఇదంతా చూస్తుంటే వచ్చే 20 రోజులు ఎన్నికల సమరం హోరెత్తడం ఖాయం అనిపిస్తోంది. విచిత్రం ఏమంటూ ఆ మూడు నియోజకవర్గాలు మూడు వేర్వేరు జిల్లాల్లో ఉన్నాయి. ఇంకో మాటలో చెప్పాలంటే మూడు భిన్న ప్రాంతాల్లోనూ ఉన్నాయి. కానీ, ఈ ఎన్నికల సందర్భంగా వీటి పేరు తెలంగాణలోనే కాదు దేశ వ్యాప్తంగానూ చర్చనీయాంశం కావడం ఖాయం. ఈ కొసన గజ్వేల్.. ఆ చివరన హుజూరాబాద్ తెలంగాణ సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం సిద్దిపేట. 1985 నుంచి 2004 వరకు 20 ఏళ్ల పాటు ప్రాతినిధ్యం వహించారు. 2009 అసెంబ్లీ ఎన్నికలకు మాత్రమే దూరంగా ఉన్న కేసీఆర్ 2014కు వచ్చేసరికి గజ్వేల్ ను తన కార్యక్షేత్రంగా ఎంచుకున్నారు. అక్కడి నుంచి తొలుత సాధారణ మెజారిటీతో గెలిచినా, 2018కి వచ్చేసరికి ఆధిక్యాన్ని అమాంతం పెంచుకున్నారు. మరోసారి మూడోసారి కూడా ఇక్కడినుంచే పోటీకి సిద్ధం అవుతారు అని భావిస్తుండగా, అనూహ్యంగా కామారెడ్డి జిల్లా కేంద్రం కామారెడ్డిని కూడా ఎంచుకున్నారు. దీనికి నిర్దిష్ట కారణం ఏమీ చెప్పలేకున్నా.. ఏదో వ్యూహం ఉండే ఉంటుందని భావిస్తున్నారు. అయితే, కేసీఆర్ టీఆర్ఎస్ స్థాపించినప్పటి నుంచి వెన్నంటి ఉన్న ఈటల రాజేందర్ 2021లో మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయ్యాక.. ఇద్దరి మధ్య దూరం చాలా పెరిగింది. హుజూరాబాద్ లో ఈటల గెలుపును ఆపేందుకు కేసీఆర్ చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో కేసీఆర్ నూ గెలుపు కోసం ముప్పు తిప్పలు పెట్టే ఉద్దేశంలో తాను గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని ఈటల ప్రకటించారు. ఇదే పెద్ద సంచలనం అనుకుంటే మరో పెను సంచలనం చోటుచేసుకుంది. ఆ దిక్కున కొడంగల్.. ఈ దిక్కున కామారెడ్డి సీఎం కేసీఆర్ ఏ ముహూర్తాన కామారెడ్డి నుంచి పోటీ చేయాలనుకున్నారో..? ఆ నియోజకవర్గం హాట్ టాపిక్ గా మారిపోయింది. ఓవైపు గజ్వేల్ లో కేసీఆర్ మీద ఈటల పోటీకి సిద్ధమని ప్రకటించగా.. అదే సమయంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా కామారెడ్డిలో కేసీఆర్ ను ఢీకొడతానని స్టేట్ మెంట్ ఇచ్చారు. అయితే, జాతీయ పార్టీలు ఈ మేరకు రెండు సీట్లలో పోటీకి వీరిని అంగీకరిస్తాయో లేదోనని అనుమానం ఉండగా, దానిని పటాపంచలు చేస్తూ టికెట్లు దక్కాయి. కాగా ,రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ అనే సంగతి తెలిసిందే. ఉమ్మడి మహబూబ్ నగర్– రంగారెడ్డి జిల్లాల సరిహద్దులో ఉంటుందీ నియోజకవర్గం. దక్షిణ తెలంగాణ పరిధిలోకి వస్తుంది. ఇక కామారెడ్డి పూర్తిగా ఉత్తర తెలంగాణ నేపథ్యం. ఒకవిధంగా చెప్పాలంటే కొడంగల్ ఈ చివరన ఉంటే కామారెడ్డి ఆ చివరన ఉంటుంది.

బిగ్ ఫైట్ ఎక్కడ? గజ్వేల్, కామారెడ్డిలో ఇంతకూ బిగ్ ఫైట్ ఎక్కడ అంటే? కచ్చితంగా ఇక్కడే అని చెప్పలేని పరిస్థితి. కానీ, ఒక మార్కు కామారెడ్డి వైపే వేయాల్సి ఉంటుంది. ఎందుకంటే.. కామారెడ్డికి ఇటు కేసీఆర్, అటు రేవంత్ రెడ్డి ఇద్దరూ కొత్తనే. గజ్వేల్ లో అలా కాదు.. కేసీఆర్ ఇప్పటికే అక్కడినుంచి రెండుసార్లు గెలిచారు. అంటే ఇప్పటికే అక్కడి పోలింగ్ బూత్ ల నుంచి సామాన్య కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకుల వరకు అందరితోనూ నేరుగా పరిచయాలు ఉన్నట్లే. కానీ, కామారెడ్డిలో అలా కాదు కదా? ఇక్కడ ఇద్దరూ తొలిసారే పోటీ చేస్తున్నారు. ఇక సామాజికంగా చూసుకుంటే కామారెడ్డిలో రెడ్ల ప్రాబల్యం ఎక్కువని చెబుతున్నారు. గజ్వేల్ లో ముదిరాజ్ లు పెద్ద సంఖ్యలో ఉన్నారని పేర్కొంటున్నారు. మరి.. ఈటలను బయటకు పంపినందుకు ఆగ్రహంగా ఉన్న ముదిరాజ్ లను, ఈసారి అధికారం దక్కించుకోవాలని చూస్తున్న రెడ్లను ఎదుర్కొంటూ కేసీఆర్ గెలుస్తారా? లేక, ఆయనతో ఢీ అంటూ బరిలో దిగిన రేవంత్, ఈటల విజయం సాధిస్తారా? అనేది చూడాలి.



## 'ఎలక్షన్ కింగ్' పద్మరాజన్ పోటీ 236వసారి నామినేషన్ దాఖలు

తెలంగాణ వీణ , హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎక్కడో తమిళనాడు నుంచి వచ్చిన 'ఎలక్షన్ కింగ్' పద్మరాజన్ పోటీ చేయడం ఏమిటని అనుకుంటున్నారా.. ? అసలు ఎవరీయన అని ఆలోచిస్తున్నారా.. అయితే పద్మరాజన్ గురించి కాస్త తెలుసుకోవాల్సిందే. తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లా మెట్టూరుకు చెందిన పద్మరాజన్ వృత్తిరీత్యా హోమియోపతి వైద్యుడు. ప్రముఖులు ఎక్కడ పోటీ చేస్తే అక్కడికి వెళ్లి ఈయన బరిలో ఉంటుంటారు. దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి, పీవీ నరసింహా రావు, జయలలిత, కరుణానిధిపై కూడా పోటీ చేశారు. ఇక పీఎం నరేంద్రమోదీ మొదలు పలువురు ముఖ్యమంత్రులు, మంత్రులు, కేంద్ర మంత్రులపై సైతం బరిలోకి దిగారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎక్కడ ఎన్నిక జరిగినా ప్రముఖులపై ఆయన పోటీకి దిగేస్తారు. 1988 నుంచి ఇలా పోటీ చేయడం మొదలుపెట్టిన పద్మరాజన్ అలా ఇప్పటి వరకు 236 సార్లు పోటీ చేశారు. కానీ ఇప్పుడు తొలిసారిగా సీఎం కేసీఆర్‌పై పోటీ చేయబోతున్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పద్మరాజన్ ఈ నెల 3న నామినేషన్ వేసి 237వ సారి పోటీకి సై అంటున్నారు. ఐదుసార్లు రాష్ట్రపతి అభ్యర్థిగా, ఐదుసార్లు ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా, 32 సార్లు లోక్‌సభకు, 72 సార్లు అసెంబ్లీకి, 3 సార్లు ఎమ్మెల్సీకి , ఒకసారి మేయర్ పదవికి, మూడు మార్లు చైర్మన్ పోస్టుకి, ఇంకా అనేక ఇతర ఎన్నికల్లో పోటీ చేశారు.

### అత్యంత విఫలమైన అభ్యర్థిగా గిన్నిస్ రికార్డు

ఇప్పటివరకు ఆయన ఏ ఎన్నికలోనూ గెలవలేదు. 35 ఏళ్లుగా పోటీ చేస్తున్న ఆయన్ను గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులలో ప్రపంచంలోనే అత్యంత విఫలమైన అభ్యర్థిగా పేర్కొనడం గమనార్హం.

### ఇలా ఎందుకు పోటీ చేస్తున్నారంటే..

ఓటమి చెందుతానని తెలిసినప్పటికీ తప్పకుండా బరిలో ఉంటారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు డిపాజిట్‌లు, ఇతర ఖర్చులు మొత్తంగా ఇప్పటి వరకు సుమారు రూ.30 లక్షలు అయినట్టు చెబుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని ప్రజలకు తెలియజేయడం కోసమే ఇలా పోటీ చేస్తున్నానని డాక్టర్ పద్మరాజన్ చెప్పుకొచ్చారు.

## మంత్రి మల్లారెడ్డి భూబాగోతం

**మంత్రి మల్లారెడ్డిపై గిరిజనుల ఆందోళన...**
**కోట్ల విలువైన భూమిని ఆక్రమించాడంటూ ధర్నా .**

తెలంగాణవీణ, మేడ్చల్ ప్రతినిధి ; మేడ్చల్ ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి భూ బాగోతాలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా మూడు చింతలపల్లి మండలం కేశవరంలోని తమ భూములను మంత్రి మల్లారెడ్డి ఆక్రమించుకున్నాడని గిరిజనులు భూ నిర్వసితులు పెద్ద ఎత్తున ఆందోళన దిగారు. కేశవరం గ్రామంలోని సర్వే నెంబర్ 33,34,35లో గల సుమారు 47 ఎకరాల 18 గుంటల భూమిని మంత్రి మల్లారెడ్డి , బిఆర్ఎస్ నాయకులతో కలిసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు . గంగారాం అనే గిరిజనుడు ఏళ్ల తరబడిగా భూమిని సాగు చేస్తున్నారు.ఇతనికి 10 మంది కొడుకులు ఉండగా అందులో 9మంది మరణించారు. బిక్షపతి బ్రతుకు దేరువు కోసం బయటకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. అయితే బిక్షపతి కి మాయ మాటలు చెప్పి కోట్ల రూపాయలు డబ్బులు ఇప్పిస్తామని నమ్మించి 47 ఎకరాల భూమిని రాత్రికిరాత్రే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. బిక్షపతికి రూ. 2 లక్షల రూపాయలు ఇచ్చి కలుస్తామని చెప్పి కలవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి మల్లారెడ్డి డబ్బులు ఇవ్వకుండా గిరిజనులను మోసం చేస్తున్నారని విమర్శించారు. 150 కోట్లు విలువ చేసే భూమిని ఆక్రమించుకొని తమ బ్రతుకులను ఆగం చేశారని మండిపడ్డారు.



## 'టీహబ్'తో యువత కల సాకారం

తెలంగాణ వీణ , హైదరాబాద్ : ఆవిష్కరణల విధానం, అంకుర సంస్థలకు అందించిన ప్రోత్సాహకాలతో అభివృద్ధి చెందుతున్న అంకుర సంస్థలకు తెలంగాణ రాష్ట్రం ఆలవాలమైంది. పారిశ్రామిక వృద్ధికి నూతన ఆవిష్కరణరణలు, సాంకేతిక విజ్ఞానం ప్రధాన కారకాలు. వినూత్న విధానాల ద్వారా పారిశ్రామిక రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నది. ఫలితంగా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగాయి. రాయితీలు, ప్రోత్సాహకాలతో స్టార్టప్ సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తున్నది. ఏటా అనేక మంది ఔత్సాహికులు 'టీహబ్' సహకారంతో తమ ప్రతిభ దేశ ప్రగతికి ఉపయోగపడేలా కృషి చేస్తున్నారు. వాటిలో కొన్ని జాతీయ ప్రాముఖ్యతను పొందాయి. డార్విన్ బాక్స్ అనే అంకుర సంస్థ తెలంగాణ నుండి యూనికార్న్ క్లబ్‌లో చేరిన మొదటి అంకుర సంస్థ. టీ–హబ్‌లో పొదిగిన సై రూట్ ఏరోస్పేస్ అనే మరో అంకుర సంస్థ భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ 'ప్రారంభ్'ను అభివృద్ధి చేసి విశిష్ట హోదాను పొందింది. తెలంగాణలో అంకుర సంస్థల వృద్ధికి తోడ్పాటు అందించేందుకు డీపీఐఐటీ, వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ నేషనల్ స్టార్టప్ అవార్డ్స్ 2022లో టీ–హబ్ 'భారతదేశంలో ఉత్తమ ఇంక్యుబేటర్' అవార్డును కైవసం చేసుకున్నది. టీ–హబ్ (టీ–హబ్ 2.0) రెండవ దశ 2022 జూన్ 28న ప్రారంభమైంది. ఇది 4,000 అంకుర సంస్థల ఆవిష్కరణరణ, పర్యావరణ వ్యవస్థ ఇతర కీలక అంశాలను కలిగి ఉండే సామర్థ్యంతో ప్రపంచంలోనే అతి పెద్ద ఆవిష్కరణరణ శిబిరాల్లో ఒకటి. ప్రభుత్వం చొరవ వల్ల 2022–23లో (జనవరి 2023 వరకు) రూ.20,237 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. 2,518 కొత్త పరిశ్రమలు ఏర్పాటవ డంతో 72,908 మందికి ఉపాధి లభించింది. ప్రస్తుతం, రాష్ట్రంలో 78 ఇంక్యుబేటర్లు, యాక్సిలరేటర్లు, కో–వరింగ్ స్పేస్‌లు ఉన్నాయి. ఇవి లైఫ్ సైన్సెస్, ఫిన్టెక్, అగ్రి టెక్, డిజిటల్ మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించాయి.

### సేవల రంగం

తెలంగాణలో సేవల రంగం 2022–23లో ప్రస్తుత ధరల ప్రకారం 17.5% వృద్ధిని సాధించింది. 2020–21లో కొవిడ్ సమయంలో సేవల రంగం బాగా దెబ్బతినగా, 2022–23లో ఈ రంగం కొవిడ్ ముందున్న జీవీఏ (2019–20) కంటే 41.1% ఎకువగా ఉన్నది. ఇది తెలంగాణలో ఉత్పత్తి అయ్యే సేవల డిమాండ్‌లో బలమైన పునరుజ్జీవనాన్ని ప్రతిబింబిస్తున్నది. తాతాలిక ముందస్తు అంచనాల ఆధారంగా, 2022–23లో, ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర జీఎస్‌వీఏలో ఈ రంగం 62.8% వాటాలు కలిగి ఉన్నది.





## గాంధీ భవన్ ఎదుట శ్రీనివాస్ గౌడ్ అనుచరుల నిరసన

తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు గాను కాంగ్రెస్ పార్టీ నిన్న 16 మంది అభ్యర్థులతో మరో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో పటాన్‌చెరు నుంచి నీలం మధు ముదిరాజ్‌కు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది. దీంతో పటాన్‌చెరు కాంగ్రెస్‌లో అసమ్మతి రాజుకుంది. టిక్కెట్ దక్కని నేతల అనుచరులు నాంపల్లిలోని గాంధీ భవన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇటీవలే పార్టీలో చేరిన నీలం మధుకు కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వడంపై ఇతర ఆశావహులు గుర్రుగా ఉన్నారు. టిక్కెట్ ఆశించి భంగపడిన కాటా శ్రీనివాస్ గౌడ్ అనుచరులు గాంధీ భవన్ వద్ద ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకారులను పోలీసులు అక్కడి నుంచి తరలించారు. ఇదిలా ఉండగా, మాజీ ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దామోదర రాజనర్సింహ... ఆందోళన చేస్తున్న కాటా శ్రీనివాస్ గౌడ్ అనుచరులకు ఫోన్ చేసి సముదాయించారు. టిక్కెట్ శ్రీనివాస్ గౌడ్‌కే ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో శ్రీనివాస్ గౌడ్ అనుచరులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## బిఆర్ఎస్ లోకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మీ నారాయణ



తెలంగాణ వీణ,శామీర్‌పేట: బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్షంగా కార్యకర్తలు పని చేయాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. తుంకుంట మునిసిపల్ ఉప్పర్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోల మొల్ల లక్ష్మీ నారాయణ అనుచరులు 10 మంది బిఆర్ఎస్ పార్టీ లో చేరగా మంత్రి మల్లారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహనా కల్పించాలన్నారు. ప్రజలను చైతన్య పరిచి బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు లక్షంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనిత లాలయ్య, కౌన్సిలర్ పోల మొల్ల పండు, మాజీ సర్పంచ్ కట్టెల రవీందర్, అశోక్, వెంకటేష్, బాలు, యాదగిరి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణం లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి..



తెలంగాణ వీణ,శామీర్‌పేట: మేడ్చల్ నియోజకవర్గం శామీర్పేట్ మండల కేంద్రం లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో జరుగుతున్న కళ్యాణంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్తేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా తుంకుంట మునిసిపల్ లోని దొంగల మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజేశ్వర్ రావు, జడ్పీటీసీ అనిత లాలయ్య, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ సుదర్శన్, మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి, గౌడ్ సంగం నాయకులు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# వైసీపీ ఖాతాలోకి ఆ రూ.150 కోట్లు ఎలా వచ్చాయి?: నారా లోకేశ్



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :టీడీపీ నేతలు ఇవాళ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ను కలిసి రాష్ట్రంలో పరిస్థితులపై లేఖ సమర్పించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, పీతల సుజాత, ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర విజయవాడలో రాజ్ భవన్ కు తరలి వెళ్లారు. గవర్నర్ కు 8 పేజీల లేఖను అందించి, రాష్ట్రంలో అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. మూడు సార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబుపై ఆధారాల్లేక పోయినా, 17ఏ అనుమతి లేకపోయినా దొంగ కేసులు పెట్టి ఎలా సతాయించారో, జ్యుడీషియల్ రిమాండ్ కు ఎలా పంపారో గవర్నర్ కు వివరించినట్టు తెలిపారు.

**ఇప్పుడు రూ.27 కోట్లు అంటున్నారు!**

స్కిల్ కేసులో తొలుత రూ.3 వేల కోట్లు అవినీతి అన్నారు, తర్వాత రూ.370 కోట్లు అన్నారు, ఇప్పుడు రూ.27 కోట్లు అంటున్నారు. అది కూడా పార్టీ అకౌంట్ లో పడ్డాయని చెప్పి ఎలా ఇబ్బంది పెట్టారో చూశాం. సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి సైకో అని అర్థమైంది, ఏ తప్పుచేయని చంద్రబాబుపై చివరకు రూ.27 కోట్లు పార్టీ అకౌంట్ కు వచ్చిందని ఆరోపణలు చేస్తున్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిపై రూ.27 కోట్లు అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తారు, అది కూడా ఎలక్టోరల్ బాండ్లు గురించి, ఎవరైనా వింటే నవ్విపోరా? 2014 నుంచి వైసీపీ ఖాతాలోకి రూ.150 కోట్లు ఎలా వచ్చాయి, వారికి ఎలాంటి ఖర్చులు లేవా?

**తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం!**

17ఏ చట్టానికి 2018లో సవరణ వచ్చింది, చంద్రబాబుపై కేసు విషయంలో పర్మిషన్ తీసుకోవాల్సి ఉండగా తీసుకోలేదని గవర్నర్ కు చెప్పాం... వివరాలన్నీ తెప్పించుకుంటామని ఆయన చెప్పారు. చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై ఉన్నారు, 10వ తేదీనుంచి రెగ్యులర్ బెయిల్ పై విచారణ ఉంది. తీర్పులను బట్టి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. ఈ ప్రభుత్వంలో దొంగ కేసులు పెట్టడం ఆనవాయతీగా మారింది. రాష్టస్థాయి నుంచి గ్రామ కార్యకర్త వరకు కేసులు పెడుతున్నారు, న్యాయపోరాటం చేస్తాం. టీడీపీ కార్యకర్తలకు న్యాయసహాయం అందిస్తున్నాం, కార్యకర్తలను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది, కాపాడుకుంటాం. ఈ వ్యవహారాలను నేను, అచ్చెన్నాయుడు వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నాం.

# యూట్యూబ్‌లో కొత్తగా 2 జనరేటివ్ AI ఫీచర్లు




తెలంగాణ వీణ , జనరల్ : టెక్ దిగ్గజం గూగుల్, తన సర్వీసెస్, ప్లాట్‌ఫారమ్స్ అందించే ఎక్స్‌పీరియన్స్‌ను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచంలో టాప్ పొజిషన్‌లో ఉన్న వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారం యూట్యూబ్ యూజర్ ఎక్స్‌పీరియన్‌ని ఇంప్రూవ్ చేయడానికి కొత్త జనరేటివ్ AI ఫీచర్‌లను డెవలప్ చేస్తోంది. ఈ అడ్వాన్స్‌డ్ ఆప్షన్లను ముందుగానే ఎక్స్‌పీరియన్స్ చేసే అవకాశాన్ని సెలక్టెడ్ యూజర్లకు అందించింది. కొత్త ఫీచర్స్ బెనిఫిట్స్, యాక్సెస్ గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

*** కొత్త ఫీచర్లు ఎలా ఉండబోతున్నాయి?**

కొత్త ఫీచర్లలో ఒకటి ఏంటంటే, ఎక్స్‌టెన్సివ్ కామెంట్ థ్రెడ్స్‌తో యూట్యూబ్ వీడియోల కామెంట్స్ కేటగరైజ్ చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తుంది. ఈ AI-బేస్డ్ టూల్ కామెంట్స్‌ని థీమ్స్ లేదా టాపిక్స్‌గా విభజిస్తుంది. యూజర్లు ఈజీగా డిస్కషన్స్‌లో పాల్గొనే సదుపాయం కల్పిస్తుంది. అంతే కాకుండా, కంటెంట్ క్రియేటర్లు ఈ కామెంట్ సమ్మరీల ద్వారా ఆడియన్స్‌తో సులువుగా ఎంగేజ్ కావచ్చు. కంటెంట్ కోసం ఫ్రెష్ ఇన్‌స్పిరేషన్ కనుగొనడానికి ఉపయోగించుకోవచ్చు.

కామెంట్ టాపిక్స్ అప్పటికే పబ్లిష్ అయిన కామెంట్స్ ఆధారంగానే జనరేట్ అవుతాయి. రివ్యూ కోసం వెయిటింగ్‌లో ఉన్న, బ్లాక్ చేసిన పదాలతో ఉన్న కామెంట్స్‌ను పరిగణించవు. వీడియో కంటెంట్ గురించి మరింత అర్థవంతమైన చర్చలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ ఫీచర్ వస్తోంది.


*** సెకండ్ ఫీచర్**

రెండో ఫీచర్‌గా కన్వర్జేషనల్ ఏఐ టూల్‌ని ఇంట్రడ్యూస్ చేస్తోంది. ఈ స్మార్ట్ AI వ్యూవర్స్‌కి వారు చూస్తున్న వీడియోకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలను అందిస్తుంది. బ్యాక్‌గ్రౌడ్ ఇన్‌ఫర్మేషన్, రిలేటెడ్ కంటెంట్‌ని సూచించడం వంటివి చేస్తుంది. వీడియో ప్లేబ్యాక్‌కు అంతరాయం కలగకుండా టూల్‌ను ఇంటిగ్రేట్ చేస్తుంది. ఎడ్యుకేషనల్ వీడియోల కోసం క్విజ్‌లు, రెస్పాన్స్‌లను ప్రొవైడ్ చేసేలా ఏఐని డిజైన్ చేశారు. ఇది కంటెంట్‌పై లోతైన అవగాహనను అందిస్తుంది. ఈ ఇన్నోవేటివ్ ఫీచర్ ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే కాకుండా యూట్యూబ్ యూజర్లకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

సినిమాలతో ఎంతగా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తుందో అంతకు మించి సోషల్ మీడియాలో హాట్ ఫోటోలు మరియు వీడియోలు చేయడం ద్వారా ఎక్కువ పాపులారిటీ సొంతం చేసుకుంటూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉంటుంది. తాజాగా బంగారు వర్ణపు డ్రెస్ లో కియారా క్లీ వేజ్ షో చేస్తూ చేసిన హాట్ షో కి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేయడం ద్వారా మరింతగా సోషల్ మీడియాలో ఈ అమ్మడు పాపులారిటీని సొంతం చేసుకోవడం తో పాటు స్టార్ హీరోలకు మరింతగా మోస్ట్ వాంటెడ్ గా మారే అవకాశాలు ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి.

# అమ్మ పేరుతో హంసానందిని కేన్సర్ పౌండేషన్!

తెలంగాణ వీణ , జనరల్ :క్యాన్సర్ మహమ్మారిని జయించిన నటీమణుల్లో నటి హంసా నందిని ఒకరు. రొమ్ము క్యాన్సర్‌తో ఆమె పెద్ద యుద్దమే చేసి జయించారు. ఇది సాధరణంగా వచ్చిన క్యాన్సర్ కాదు. తన తల్లి నుంచి జన్యుపరంగా క్యాన్సర్ బారిన పడాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఎంతో మానసిక క్షోభకి గురయ్యారు. అయినా మహమ్మారిని జయించి ఎంతో మందిలో స్ఫూర్తి నింపారు. అప్పటి నుంచి హంసానందిని క్యాన్సర్ బాధితల పట్ల ఏదో వీడియో రూపంలో నెటి జనుల ముందుకొస్తున్నారు. తన బాధ్యతగా అవేర్ నేస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొస్తున్నారు. తాజాగా నేడు నేషనల్ క్యాన్సర్ డే సందర్భంగా హంసానందిని మరో వీడియోని ఇన్ స్టాలో పోస్ట్ చేసారు. అందులో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమానికి సంబంధించి తమ యామినీ పౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా యామినీ పౌండేషన్ ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పౌండేషన్ కి సంబంధించిన మెయిల్ ద్వారా కూడా తమ సమస్యని వివరించవచ్చు అని పేర్కొన్నారు. ఇది అసలు విషయం రెగ్యులర్ సెల్ఫ్ చెకప్స్.. మామోగ్రఫీ.. జెనెటిక్ పరీక్షలు చేయించుకొంటే క్యాన్సర్ బారిన పడకుండా ఉంటే రక్షించుకోవచ్చని చెబుతున్నారు. బ్రెస్ట్ కేన్సర్, దానికి సంబంధించిన చికిత్సల గురించిన సమాచారం దేశంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడాలన్నది తన లక్ష్యమని హంసానందిని చెబుతున్నారు. జీవితంలో ప్రతి క్షణాన్ని ఆఖరి క్షణంలా జీవించాలని... క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించి, సాధ్యమైనంతమంది ప్రాణాలు కాపాడాలని. దాని కోసమే మా అమ్మ పేరు మీద 'యామిని కేన్సర్ ఫౌండేషన్' నెలకొల్పనున్నట్లు చెప్పొకొచ్చారు. `కష్టాలతో కూడిన ప్రయాణం అందమైన గమ్యానికి మార్గం. ఎప్పుడూ బతుకు మీద ఆశ వదులుకోవద్దు. కేన్సర్ నుంచి బయటపడడం ఒక్కటే కాదు.. మళ్లీ ఆరోగ్యకరమైన అద్భుతమైన జీవితం కూడా సాధ్యమే అని గతంలో ఓ వీడియో చేసారు



# 'పురందేశ్వరి ఓ మేకవన్నె పులి..



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారనే భయం దగ్గుబాటి పురందేశ్వరిలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రముఖ దర్శకనటుడు, ఏపీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోసాని కృష్ణమురళి అన్నారు. పురందేశ్వరి ఓ మేక వన్నె పులి అని, ఆమె నిజస్వరూపం తెలిస్తే అంతా షాకవుతారు అని అన్నారాయన. మంగళవారం హైదారాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దగ్గుబాటి పురందేశ్వరి భారత ప్రధాన న్యాయమూర్తికి ఈ మధ్య లేఖలు రాశారు. దేశం మీద ఆమెకు ప్రేమ ఎక్కువ ఉందని అంతా అనుకోవాలని ఆమె తాపత్రయపడుతున్నారు. కానీ, ఆమె ఎలాంటిదో అందరికీ తెలుసు. ఆమె సోదరుడు బాలకృష్ణ ఎలాంటి పనులు చేసినా ఆమె మద్దతు ఇవ్వడం అంతా చూశారు. బాలకృష్ణకు ఎలాంటి సంస్కారం ఉందో అందరికీ తెలుసు. బాలకృష్ణ ఆడవాళ్లపై దారుణమైన కామెంట్లు చేశారు. తుపాకీతో కాల్చి మనుషుల్ని చంపబోయారు. ఆ ఘటన జరిగి 16 ఏళ్లు అయ్యింది. చివరికి చట్ట సభ్యుడిగా అసెంబ్లీలో విజిల్స్ వేసి.. తొడలు కొట్టి.. అభ్యంతరకర రీతిలో వ్యవహరించారు. కానీ, బాలకృష్ణ ఏం మాట్లాడినా.. ఏం చేసినా పురందేశ్వరి మద్దతు ఇస్తారు. ఆయన మానసిక రోగి అని చాలామంది చెప్తుంటారు. మరి ఆయన ఇంకా మానసిక రోగిగానే ఉన్నారా? అనేది పురందేశ్వరి చెబితే బాగుంటుంది. చంద్రబాబు కోసమే పురందేశ్వరి పని చేస్తున్నారు. ఓటుకు ఓటుతో చంద్రబాబు తెలంగాణ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నించారు. ఆ కేసు తర్వాత చంద్రబాబు ఏపీకి పారిపోయాడు. అలాంటి వ్యక్తికి పురందేశ్వరి మద్దతు ఇస్తున్నారు. ఆమెకు నిజాయితీ, విలువలు రెండూ లేవు. ఆమె అసలు బీజేపీకి అధ్యక్షురాలు ఎందుకు అయ్యారు?. పార్టీ కోసం ఏనాడైనా పురందేశ్వరి పాటు పడ్డారా?. ఒక ఊరిలో అయినా తిరిగారా? అని పోసాని నిలదీశారు.



# ప్రజల పక్షమా ? మోడీ పక్షమా ?



తెలంగాణవీణ , ఏపీ బ్యూరో : ఏపీలో ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికి పొలిటికల్ హిట్ మాత్రం ఎంతకూ తగ్గడం లేదు.వైసీపీ, టీడీపీ, జనసేన మధ్య రాజకీయ రగడ రాజుకుంటూనే ఉంది.అయితే వైసీపీ మరియు టీడీపీ జనసేన కూటమి ప్రత్యర్థి పార్టీలుగా ప్రతిబింభించుకుంటున్నా.ఆ మూడు పార్టీలు ఒకే విధానంలో నడుస్తున్నాయనే విమర్శ ప్రస్తుతం ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో ఎక్కువగా వినిపిస్తోంది.ఏపీ అభివృద్దిలో భాగమైన పోలవరం, కడప స్టీల్ ప్లాన్, విశాఖ రైల్వే జోన్.వంటి వాటిపై ఈ మూడు పార్టీలు కూడా ఒకే వైఖరిని కొనసాగిస్తున్నాయి.

ముఖ్యంగా పోలవరం విషయంలో వైసీపీ సర్కార్ ఎప్పటికప్పుడు మాట మారుస్తూ పూర్తిగా ప్రాజెక్ట్ నే పక్కన పెట్టేసింది.అయితే ప్రాజెక్ట్ విషయంలో టీడీపీ జనసేన పార్టీలు అనుకున్న రీతిలో స్పందించడం లేదనేది కొందరు చేస్తున్న విమర్శ.

ప్రాజెక్ట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదా నిధుల కొరతపై కేంద్రాన్ని నిలదీయడం వంటి చర్యలను టీడీపీ జనసేన పార్టీలు ఏ మాత్రం పాటించడం లేదు.అలాగే ఎన్నో ఏళ్లు పెండింగ్ లో ఉన్న విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాన్ వంటి వాటిపై కూడా పెద్దగా నోరు మెదపడం లేదు.రాష్ట్ర రాజకీయాల విషయంలో ఒక పార్టీపై ఇంకో పార్టీ తీవ్రంగా విమర్శలు చేసుకునే వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు. రాష్ట్రాభివృద్దికి బాటలువేసే అంశాలను ఎందుకు ప్రస్తావనకు తీసుకురావడం లేదనే చర్చ వాడి వేడిగా జరుగుతోంది.దీన్ని బట్టి ఈ మూడు పార్టీలు కూడా కేంద్రాన్ని తొత్తులుగా ఉన్నాయా అనే సందేహాలను కూడా వ్యక్తం చేస్తున్నారు కొందరు.

జనసేన పార్టీ బీజేపీతో ఆల్రెడీ పొత్తులో ఉన్న సంగతి విధితమే.అందువల్ల కేంద్ర ప్రభుత్వ చర్యలను పవన్ ప్రశ్నించే అవకాశం లేదు.ఇక టీడీపీ విషయానికొస్తే బీజేపీతో దోస్తీ కోసం ఆ పార్టీ కూడా తెగ ఆరాటపడుతోంది.అందువల్ల మోడీ సర్కార్ ను వేలెత్తి చూపే సాహసం చంద్రబాబు కూడా చేసే అవకాశం లేదనేది కొందరి మాట.ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసీపీ విషయానికొస్తే.జగన్ ప్రభుత్వానికి మరియు మోడీ ప్రభుత్వానికి మధ్య అంతర్గత పొత్తు ఉందనే టాక్ ఎప్పటి నుంచో వినిపిస్తోంది.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే సాహసం జగన్ చేసే అవకాశం లేదు.మొత్తానికి ఏపీలోని మూడు ప్రధాన పార్టీలు కూడా మోడీ సర్కార్ విషయంలో ఒకే విధమైన వైఖరి తో ఉండడంతో. ఇంతకీ ఈ పార్టీలు ప్రజల పక్షమా ? మోడీ పక్షమా ? అనే సందేహాలను వ్యక్తం చేస్తున్నారు కొందరు

## ప్లాట్‌ఫామ్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో 12వ ప్లాట్‌ఫామ్‌పై నిరీక్షిస్తున్న ప్రయాణికులపైకి బస్సు ఒక్కసారిగా దూసుకెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్ చేసిన తప్పిదానికి మూడు నిండు ప్రాణాలు బలయ్యాయి. విజయవాడలోని ఆటోనగర్ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో 12వ ప్లాట్‌ఫామ్‌లో గుంటూరు వెళ్లేందుకు రెడీగా ఉంది. ఇక బస్సు స్టార్ట్ చేసిన డ్రైవర్ రివర్స్‌గేర్ వేయబోయి.. ఫస్ట్‌గేర్ వేశాడు. అంతే ఇంకేముందు.. బస్సు ఒక్కసారిగా ప్లాట్‌ఫామ్‌పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కండక్టర్‌తోపాటు ఓ మహిళ, బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది బస్సుకింద నలిగి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ షాకింగ్ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## ఈసారి గెలిస్తే రాష్ట్రాన్ని అమ్మేయాలని చూస్తున్నారు: జగన్ పై కన్నా ఫైర్



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ వల్ల ఇప్పటికే హైదరాబాద్ లో మన ఆస్తులు పోయాయని మండిపడ్డారు. ఈ సారి ఎన్నికల్లో గెలిస్తే ఏపీని కేసీఆర్ కు అమ్మేద్దామని జగన్ చూస్తున్నారని విమర్శించారు. 2019 ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి జగన్ గెలిచారని చెప్పారు. తమనే కాకుండా ఎన్నికల్లో గెలిచిన తర్వాత రాష్ట్రాన్ని కూడా జగన్ మోసం చేశారనే విషయాన్ని ప్రజలు గమనించారనే... ఓటర్ల జాబితాలో అవకతవకలు చేసి గెలవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా 40 రోజులుగా తెలంగాణకు నీరు వెళ్తోందని... అయినా జగన్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్జీ రంగా 123వ జయంతి సందర్భంగా గుంటూరు బృందావన్ గార్డెన్స్ లో ఆయన విగ్రహం వద్ద టీడీపీ నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కన్నా పైవ్యాఖ్యలు చేశారు.

# మైనంపల్లికి ఓటేస్తే చిక్కడు దొరకడు

**ఆడబిడ్డగా ఆదరిస్తే అభివృద్ది చేస్తా**
**- మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి**





తెలంగాణవీణ, మెదక్ ; మైనంపల్లికి ఓటేస్తే చిక్కడు దొరకడని, ఆడబిడ్డగా ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి తో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానని మెదక్ బి ఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రామయంపేట మండల పరిధి లోని లక్ష్మాపూర్, కాట్రాల్ , తాండ, దంతపల్లి, బాపనయ్య తాండ, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బోనాలు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడారు.గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేక పోగా ..ప్రజలకు ఏమేరకు అందుబాటులో ఉన్నాడో ప్రజలు ఆలోచించాలని కోరారు. 13 ఏళ్లపాటు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుకోకుండా పత్తా లేకుండా పోయిన మైనంపల్లి తన కొడుకును ఎమ్మెల్యేగా చేసేందుకు ఎత్తుకొని వచ్చాడని ఆరోపించారు. నియోజకవర్గపై ఎలాంటి అవగాహన లేని వారు ఎమ్మెల్యేగా గెలిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజలు అలోచించి ఓటు వేస్తే అభివృద్ధి చెందుతుదని అన్నారు. కాంగ్రెస్ చెప్పే మాయమాటలు విని మోసపోవద్దని, 11 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ 10 ఏళ్ళ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిదని వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాల ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రైతులకు పంటల సాగుకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రైతు భీమా, రైతు బంధు పథకాలను ప్రవేశ పెట్టింట్లు చెప్పారు. కల్యాణలక్ష్మి పథకం కింద అడబిడ్డల పెళ్లి కోసం రూ. 1, 00,116 అందచేస్తున్నామని, అధికారంలోకి వస్తే మరింత పెచ్చుకొనున్నామని తెలిపారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ. 3,000 పింఛన్ ఇవ్వనున్నాట్లు పేర్కొన్నారు. రామయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 2001 లో ఉమ్మడి రామయంపేట మండలంలో జడ్పిటిసి సభ్యురాలుగా తనకు రాజకీయ జీవితాన్ని అందించిందని, మీరు పెట్టిన మొక్కను అని గుర్తుంచుకొని తనకు ఓటు వేస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో
# నామినేషన్ దాఖలు...

**ఆడబిడ్డ లాగా ఆశీర్వదించండి.**
**ప్రజల నుంచి మంచి స్పందన ఉంది.**
**మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామనే నినాదంతో ముందుకు వెళ్తాం.**
**మెదక్ బారాస అభ్యర్థి... పద్మ దేవేందర్ రెడ్డి**



తెలంగాణవీణ: మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బి అర్ ఎస్ అభ్యర్థి స్వగ్రామం కోనాపూర్ పోచమ్మ ఆలయం లో. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడు పాయల వనదుర్గ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మెద క్ రిటర్నింగ్ కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నామినేషన్ వేసినట్టు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తెలిపారు..

తెలంగాణ ఉద్యమ సమయంలో మెదక్ నియోజకవర్గం ప్రజలు నాకు చేదోడు వాదోడుగా నిలిచి ముందు ఉన్నారు అని పేర్కన్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని పలు అభివృద్ధి కార్యక్రమాలు ముందు ఉంచానని అన్నారు.

ఇక్కడి ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి ఆశీస్సులతో జిల్లా హెడ్ క్వార్టర్ అయ్యింది అన్నారు.

వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో సాగునీటి కోసం ఏం ఎన్ కెనాన్. ఎఫ్ ఎన్ కెనాల్ కు లైనింగ్ చేసి పంట పొలాలకు సాగునీరు అందించమన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరుంచడం జరిగింది అన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి కలలాగానే మిగిలి పోతాయి అనుకున్నా కార్యక్రమాలను మెదక్ కలెక్టరేట్ , ఎస్పీ కార్యాలయాం, రైల్వే, మెడికల్ కాలేజీనిఏడు సంవత్సరాలలో తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ఆడబిడ్డ లాగా ఆశీర్వదిస్తూన్నారని ప్రజల దగ్గర నుంచి మంచి స్పందన ఉందన్నారు . మెదక్ నియోజకవర్గాన్ని ప్రజల ఆశీస్సులతో మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు...

పద్మా దేవేందర్ రెడ్డి తరపున మరో నామినేషన్ సెట్ ను మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మెదక్ రిటర్నింగ్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లి కార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు కేసీఆర్ కొండంత అండ -

**- బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి**



తెలంగాణవీణ,మెదక్ ; తెలంగాణ ఉద్యమంలో దివ్యాంగుల పాత్ర మరువలేనిదని, వారిని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కొండంత అండగా నిలిచారని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ లోని మాయ గార్డెన్ లో నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు దివ్యాంగులను చిన్నచూపు చూశాయని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వారి సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు దివ్యాంగులకు చాలీచాలని పెన్షన్ అందజేయగా... మన ప్రభుత్వం ఇటీవల రూ.4,016 పెంచినట్లు వివరించారు. రాబోయే మన ప్రభుత్వంలో రూ.6, 016 పెంచనున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు వినికిడి యంత్రాలు,నడవలేని స్థితిలో ఉన్నవారికి మూడు చక్రాల బ్యాటరీ వాహనాలు, స్కూటీలను అందజేస్తున్నట్లు చెప్పారు. విడుదలవారీగా దివ్యాంగులకు అందరికీ పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. రాబోయే ప్రభుత్వంలో అర్హత ఉన్న దివ్యాంగులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆడబిడ్డగా ఆశీర్వదించి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర దివ్యాంగుల సహకార సంఘం చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మెదక్ టౌన్ దివ్యాంగుల అధ్యక్షులు ఏండీ నాసీర్, దివ్యాంగుల విద్యార్థుల జేఏసీ చైర్మన్ విజయ్ కుమార్ దివ్యాంగుల సంఘంసభ్యులునాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిలో
# భాగముగా విస్తృత తనిఖీలు



తెలంగాణ వీణా: దుండిగల్, 7 నవంబర్ ఎన్నికల నియమావళి లో భాగముగా విస్తృత తనిఖీలు చేపడుతున్న దుండిగల్ పోలీసులు మరియు బాలా నగర్ SOT పోలీసులు. సి.ఐ దుండిగల్ పోలీస్ స్టేషన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ రోజు 7 నవంబర్ మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో దుండిగల్ పియస్ పరిదిలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద ఓ ఆల్టో కార్ (TS 08 FS 2003 ) లో తరలిస్తున్న 50లక్షల రుపాయలను పట్టుకున్న దుండిగల్ పోలీసులు..కూకట్ పల్లి నుండి బోరంపేట్ వై పు వస్తున్న కారు ను ఆపి తనిఖీలు చేసి అందులోని 50లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తు లో మహేందర్ యాదవ్ మరియు బుచ్చిరెడ్డి లను ప్రశ్నించగా పొందన లేని సమాదానములు సరైన పత్రాలు లేకపోవడంతో 50లక్షల నగదు ను సీజ్ చేసిన అధికారులు.మరో వ్యక్తి నిఖిల్ పారిపోయారు.ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కమిటీ ముందు డబ్బులను అప్పగిస్తామన్న దుండిగల్ పోలీసులు డబ్బులు తరలించిన వ్యక్తులు సరైన ధ్రువపత్రాలను చూపిస్తే నగదున అదికారుల పరిశీలన అనంతరం తిరిగి అప్పగి ఇస్తామని తెలిపిన పోలీసు ఉన్నత అధికారులు.

## దుష్ట చతుష్టయం... గట్టిగా ఇచ్చిపడేసిన జగన్!



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్.. గత ఏడాది కాలంగా చెబుతున్న మాటనే మరోసారి చెప్పుకొచ్చా రు. తనకు దత్తపుత్రుడి మద్దతు, ఎల్లో మీడియా సపోర్టు అవసరం లేదని చెప్పారు. దుష్ట చతుష్టయం.. అంటూ ఆయన తరచుగా చేస్తున్న విమర్శలు తెలిసిందే. ఈ సారి మరింత గట్టి కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబుకు ఎల్లో మీడియా, దత్తపుత్రుడి అండ ఉందని చెప్పారు. తనకు ప్రజలే అండగా ఉన్నారని.. దేవుడి దయతో ప్రజల చల్లని దీవెనలతో ఉన్నానని అన్నారు. తాజాగా పుట్టపర్తిలో వైఎస్సార్ రైతు భరోసా నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'చంద్రబాబు హయంలో స్కాంలు తప్ప స్కీమ్‌లు గుర్తుకు రావు. బాబు హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం, ఫైబర్ గ్రిడ్ స్కాం, మద్యం, ఇసుక దందా ఇలా అన్నీ స్కామ్‌లే. చంద్రబాబు ఏది ముట్టుకున్నా స్కాంలే. చంద్రబాబుకు దోచుకోవడం, దాచుకోవడమే తెలుసు. ఏపీని దోచుకునేందుకు చంద్రబాబు పదవి కావాలి. చంద్రబాబు పాలనలో ప్రజలు, పేదలు, వృద్ధులు, విద్యార్థుల గురించి ఆలోచించలేదు. బాబు పాలనలో స్కీముల గురించి కాదు.. స్కాముల గురించి పాలన జరిగింది`` అని వ్యాఖ్యానించారు. తనకు అబద్ధాలు చెప్పడం రాదని సీఎం జగన్ అన్నారు. అందరికీ మంచి చేయడం మాత్రమే తెలుసని, మీ ఇంట్లో మంచి జరిగిందా లేదా అనేది మాత్రమే చూడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. మంచి జరిగి ఉంటే మీరే సైనికులుగా నిలబడాలని కోరారు. ``గెలవడానికి ఒక దత్తపుత్రుడి సాయం, ఎల్లో మీడియా సపోర్టు అవసరం లేదు. గెలవడానికి పైన దేవుడు, మీ అందరి ఆశీస్సులే. మీ బిడ్డ నమ్ముకుంది మిమ్మల్ని మాత్రమే. నాకు మద్దతు ఇవ్వాలని దత్తపుత్రుడిని మీ బిడ్డ కోరడు. నాకు సపోర్ట్ చేయాలని ఎల్లో మీడియాను కూడా మీ బిడ్డ ఏనాడూ కోరడు. మీ బిడ్డకు మీరు ఉన్నారు. మీ సపోర్టు ఉంది`` అని వ్యాఖ్యానించారు. బంగారు ఇస్తామంటారు.. నమ్మొద్దని ప్రజలకు జగన్ పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాబోయే రోజుల్లో మోసాలు, అబద్దాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. వాటిని నమ్మకండి. బంగారం, కార్లు ఇస్తామంటారు.. అవన్నీ అబద్దాలేనని చెప్పుకొచ్చారు.

## వైసీపీ కి సమాధి కడితేనే దళితులకు రక్ష: అచ్చెన్నాయుడు



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : దళిత సమ్మేళన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్య క్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జగన్ రెడ్డిపాలనలో ఎప్పుడూ లేని విధంగా దళితులపై దాడు లు, దారుణాలు జరుగుతున్నాయని అన్నారు. రాజ్యాంగం ప్రకారం దళితులకు రావాల్సిన నిధులు, హక్కుల ను జగన్‌రెడ్డి లాగేసుకు న్నారని విమర్శించారు. దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని, అక్రమాలను సీఎంకు తెలిపే అవకాశం కూడా దళిత మంత్రులు, ప్రజాప్రతి నిధులకు లేదని అన్నారు. అదే చంద్రబాబు పాలనా కాలంలో తమ వర్గాలకు ఏదైనా అన్యాయం జరిగితే తాము మంత్రిమండలి సమావేశంలోనే అడిగేవాళ్లమని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే తిరిగి దళితులకు ఆత్మగౌరవం, రక్షణ లభిస్తాయని అన్నారు. దళి తులచేత ఓట్లు వేయించుకొని దళితులకే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్‌రెడ్డి అని అన్నారు. టీడీపీ స్థాపన కు ముందు బడుగు, బలహీన వర్గాలను ఓటుబ్యాంక్ గానే చూసేవారని, కానీ ఎన్టీయార్, ఆ తర్వాత చంద్ర బాబు బడుగులకు ముఖ్యంగా దళితులకు ఆర్థిక, రాజ కీయ, సామాజిక అవకాశాలు కల్పించారని గుర్తు చేశా రు. అటువంటిది జగన్‌రెడ్డి మాయమాటలు నమ్మి 2019లో ఒకసారి మోసపోయామని ఈసారి అలా జరగకూడ దని, దళితులంతా కలిసి రిజర్వ్‌డ్ స్థానాలైన 29 స్థానాల్లోనూ టీడీపీని గెలిపించాలని కోరారు. జగ న్‌రెడ్డి అవినీతి, అక్రమాల పాలన కారణంగా ప్రజలం తా విసుగుచెంది ఉన్నారని,టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే అన్ని స్థానాలు గెలిచే అవకాశముందని అన్నారు. ప్రతిరోజూ ఉదయాన్నే లేవగానే దళితులపై జరుగుతు న్న దాడుల గురించి వినాల్సి వస్తోందని, ఇన్ని దాడులు జరుగుతున్నా జాతీయ స్థాయిలో ఉన్న మానవహ క్కుల సంఘం, ఎస్సీ కమిషన్, మేధావులు ఏం చేస్తున్నారని, వారెందుకు ప్రశ్నించడం లేదని అడిగారు. ఒకవైపున దళితులను ఊచకోత కోస్తూ మరోవైపు సామాజిక సాధికా రిత బస్సు యాత్రలు చేయడానికి సిగ్గుందా అని వైసీపీ నేతలను అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

## పూర్తయిన చంద్రబాబు కంటి ఆపరేషన్



తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో : టీడీపీ అధినేత చంద్రబాబుకు హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో మంగళవారం శస్త్ర చికిత్స పూర్తయింది. ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు ఆయనకు విజయవంతంగా క్యాటరాక్ట్ ఆపరేషన్ ను నిర్వహించారు. ఈ ఆపరేషన్ దాదాపు 2 గంటల సేపు కొనసాగింది. శస్త్ర చికిత్స ముగిసిన వెంటనే ఆయన జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి బయల్దేరారు. ఇంటికి చేరుకున్న తర్వాత ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకోనున్నారు. మరోవైపు చంద్రబాబును చూసేందుకు పెద్ద సంఖ్యలో టిడిపి అభిమానులు ఆసుపత్రికి వచ్చారు. చంద్రబాబు కంటి ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల టిడిపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో చంద్రబాబు ఎడమ కంటికి సర్జరీ చేయించుకున్నారు. ఈ మేరకు కుడి కంటికి శస్త్ర చికిత్స జరిగింది.

## వాళ్ల కోసమే చంద్రబాబు అధికారంలోకి రావాలనుకుంటున్నారు: సీఎం జగన్




తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్కీముల గురించి కాకుండా, స్కాముల గురించి ఆలోచనలు జరిగాయని ఏపీ సీఎం జగన్ విమ ర్శించారు. స్కిల్ స్కాం, ఫైబర్ నెట్ స్కాం, అమరావతి భూముల స్కాం, ఇసుక స్కాం జరిగాయని ఆరోపించారు. చంద్రబాబు వెంట గజదొంగల ముఠా, దత్తపుత్రుడు ఉన్నారని వ్యాఖ్యానించారు. తన కోసం, తన వెనుక ఉన్న గజదొంగల ముఠా కోసమే చంద్రబాబు అధికారం కోరుకుంటున్నారని సీఎం జగన్ పేర్కొన్నారు. ఇవాళ పుట్టప ర్తిలో సీఎం జగన్ రైతు భరోసా నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబుకు రైతులకు మంచి చేయాలన్న ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రైతులకు పెట్టుబడి సాయంపై ఆయన ఎన్నడూ ఆలోచించలేదని సీఎం జగన్ అన్నారు.

# బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

- తీగుల్ల పద్మారావు
తార్నాక లో విస్తృత ప్రచారం....
భారీగా తరలివచ్చిన కార్యకర్తలు...





తెలంగాణవీణ, తార్నాక : సికింద్రాబాద్ ను అభివృద్ధి పథంలో నడుపుతున్నామని, ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు సాధించి వివిధ కీలక ప్రాజెక్టు లను కుడా చేపట్టామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా మంగళ వారం తార్నాక డివిజను పరిధిలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి వివిధ కాలనీలు, బస్తీ ల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచార పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు ఉపకరించే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆసరా పెన్షన్ల మొత్తాన్ని దశల వారీగా పెంచేలా, మేనిఫెస్టో లో చేసిన ప్రకటనతో ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. అదే విధంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో లో పొందు పరచిన వివిధ అంశాలకు ప్రజల నుంచి సానుకూలత లభిస్తోందని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేప దుతున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తగా సితాఫలమండీ లో సికింద్రాబాద్ ప్రజలకు ఉపకరించే జూనియర్, డిగ్రీ కాలేజీ లను నెలకొల్పామని, తుకారాం గేట్ ఆర్ యు బీ నిర్మించామని, సితాఫల మండీ, అడ్డగుట్ట, లాలాపేట లలో ఆసుపత్రుల నిర్మాణ చేపట్టామని తెలిపారు. తార్నాక ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులను తాము చేపట్టామని, తార్నాక లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, లాలాపేట లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం, లాలాపేట రోడ్డు విస్తరణ వంటి పనులు చేపట్టామని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత లతో పాటు బీరాస సీనియర్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాద యాత్రలో పాల్గొన్నారు. తార్నాక, చింతల్, కీమ్తీ కాలనీ, నాగార్జున నగర్, ఓల్డ్ డైరీ, హనుమాన్ నగర్, తదితర ప్రాంతాల్లో పద్మారావు పాదయాత్ర సాగింది. డైరి ఫార్మ్ కార్మిక సంఘం నేతలు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తో సమావేశమై ఆయనకు మద్దతు తెలిపారు.

## బిఆర్ఎస్ ను వీడిన మండల పార్టీ అధ్యక్షుడు

తెలంగాణ వీణ నాగర్ కర్నూల్



అచ్చంపేట, బీఆర్ఎస్ బల్మూర్ మండల పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరాడు. బల్మూర్ మండలం పార్టీ అధ్యక్షుడు ఆవుల తిరుపతయ్య దాదాపు 100 మంది అనుచరులతో కలిసి జినుకుంట లో డిసిసి అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరాడు . ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ నియంతృత్వ పోకడలు నచ్చకే నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నార న్నారు. అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖరా రైందని కేవలం మెజార్టీ పెంపుకోసమే తాము ప్రయ త్నిస్తున్నామని డాక్టర్ వంశీకృష్ణ అన్నారు .బీఆర్ఎస్ పార్టీని నల్లమల్లలో బొంద పెట్టడమే లక్ష్యంగా ఇక్కడి ప్రజలు ముందుకు వెళుతున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు గిరి వర్ధన్ గౌడ్, నేతలు నరసింహారెడ్డి, అడపాల రామ్ రెడ్డి, బాణాల రమేష్, రామచంద్రారెడ్డి ,యాదగిరిరావు ,నిరంజన్ గౌడ్, రామన్ గౌడ్, బాలరాజ్ గౌడ్, వెంకటయ్య ,రమేష్, దొంతి లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఆర్ ప్రచారానికి విశేష స్పందన..

మంగళహారతులతో మహిళా ఓటర్ల స్వాగతం..



తెలంగాణ వీణ , హైదరాబాద్ : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. పలు కాలనీలో నిర్వహిస్తోన్న ఇంటింటి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అభిమాన నాయకుడే తమ డివిజన్ కి రావడంతో దారి పొడవునా పూల జల్లులతో , పుల దండలు, శాలువా లతో సత్కరిస్తూ, మహిళలు వీర తిలకం దిద్ది మంగళ హారతులతో మహిళా ఓటర్లు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి అందరినీ ఆత్మీయంగా కలుస్తూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. కేసీఆర్ నాయక త్వంలో జరిగిన అభివృద్ధిని, మేనిఫెస్టోను, 400లకే ఇస్తానన్న గ్యాస్ ను, 15లక్షల ఇన్సూరెన్స్ ను గురించి వివరిస్తూ, ఓటర్ల సంపూర్ణ మద్దతు కూడగట్టుకుంటూ జెట్ స్పీడ్ తో ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

## ఇదమ్మతల్లి ఆలయానికి ఆర్థిక సహాయం



తెలంగాణవీణ, నాగారం ; నాగారం మున్సిపా లిటీ తొమ్మదోవార్డు పరిధిలోని రజక సంఘము ఆధ్వర్యంలో నూతనంగా పున: ర్మిస్తున్న ఇదమ్మా తల్లీ ఆయల నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ కోమీరెల్లి అనిత సుధాకర్ రెడ్డి దంపతులు తమ వంతుగా రూ, 10,011 రూపాయలను రజక సంఘము అధ్యక్షులు అన్నంరాజు మహేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తాన న్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో విజయా పూరి కాలనీ అధ్యక్షులు సత్యంరాజు,చెండి శ్రీనివాస్,జ్ఞానేశ్వరి,సురేందర్ గౌడ్ లు పాల్గొన్నారు



చెన్నూరు నియోజకవర్గం, క్యాతనపల్లి మున్సిపాలిటీలోని ప్రభుత్వ విప్ & చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్న గారి స్వగృహంలో "చెన్నూర్ ప్రగతి ప్రస్థానం" పుస్తకాని జైపూర్ మండల నాయకులకు అందజేయడం జరిగింది

## బీసీలకు ద్రోహం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు

ఓబీసీ సెల్ నార్దన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగ గిరి వర్ధన్ గౌడ్

తెలంగాణ వీణ నాగర్ కర్నూల్ అచ్చంపేట .బీసీలను ఓటు వేసే యంత్రాలుగా వాడుకుంటూ బీసీలకు మాయమాటలు చెప్పి అధికా రంలోకి వచ్చిన వి ఆర్ ఎస్ బిజెపి పార్టీలు అడుగున బీసీలను వంచనకు గురిచేస్తున్నాయని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు వంగ గిరి వర్ధన్ గౌడ్ ఆరోపించారు మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఓబీసీ సెల్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా గిరి వర్ధన్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు వెనుకబడిన వర్గాల సంక్షేమానికి హామీ ఇచ్చిన రూ.25,000 కోట్లు ఎక్కడ ఉన్నాయని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 34% నుంచి 23%కి ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. 17 మంది క్యాబినెట్ మంత్రుల్లో 54% జనాభా ఉన్న బీసీ వర్గానికి కేవలం మూడు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నార న్నారు. ప్రధాన శాఖలైన రెవెన్యూ, ఆరోగ్యం, నీటిపారుదల, పరిశ్ర మలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషల్, ఐ.టి. శాఖలన్నీ కెసిఆర్ కుటుంబ సభ్యులకు మాత్రమే ఇచ్చి రాష్ట్ర ఖజానాను దోచుకుంటున్నారని ఆరో పించాడు. రానున్న ఎన్నికలలో బీసీలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## కాప్రా లో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి విశేష స్పందన ; ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి

తెలంగాణ వీణ,కాప్రా ;ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారానికి హాజరై కాప్రా డివిజన్ లోని ఇందిరా నగర్ సాయి బాబా నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్రారెంటీలను ప్రజలకి వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశాయని ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మీరందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ మాట నిల బెట్టుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొబ్బరి నాగశేషు,పత్తి కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, అడపు శ్రీనివాస్, తోటకూర శ్రీకాంత్,ము రలి, కె.నాగరాజు, జగదీష్,సుమన్, జ్యోతి, లక్ష్మి, శ్రీధర్,సతీష్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,వినోద్,ప్రశాంత్, నాగరాజు,ఆరిఫ్, శాబుద్ధిన్, శ్యాం, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.










# యాత్ర 2లో సోనియా

తెలంగాణ వీణ , సినిమా : గత ఎన్నికలలో యాత్ర సినిమా ఎలాంటి ఫలితం అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవిత ఆధారంగా తెరపైకి వచ్చిన ఆ సినిమా మేకింగ్ పరంగా కూడా ప్రశంసలు అందుకుంది. ఇక దర్శకుడు మహి వి రాఘవ ఇప్పుడు యాత్ర 2 సినిమాలో వైఎస్ జగన్ సంబంధించిన అంశాలను హైలైట్ చేయబోతున్నాడు. అయితే ఈ సినిమాలోని క్యాస్ట్ తోనే అంచనాలను పెంచేస్తున్నారు. ఇంకా ప్రొడక్షన్ పరంగా కూడా ఎక్కడ తగ్గకుండా సినిమాలను నిర్మిస్తున్నట్లుగా తెలుస్తుంది. 'యాత్ర 2'ని త్రీ ఆటం లీవ్స్, వి సెల్యులాయిడ్, శివ మేక సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్రలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి నటిస్తుండగా, వైఎస్ జగన్ పాత్రను కోలీవుడ్ యువ హీరో జీవా పోషిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇక ఇప్పటికే చంద్రబాబు పాత్రకు సంబంధించి లుక్ విడుదల చేశారు. ఆయన పాత్రలో మహేష్ మంజ్రేకర్ నటిస్తున్నారు. ఇక 'యాత్ర 2'లో సోనియా పాత్రలో జర్మన్ నటి సుజానే బెర్నెర్ట్ నటిస్తున్నారు. ఆమె క్యారెక్టర్ పోస్టర్‌ను చిత్ర నిర్మాతలు మంగళవారం విడుదల చేశారు. జర్మనీలో జన్మించిన సుజానే యాడ్-కమర్షియల్, హిందీ సినిమాలు, వెబ్ సిరీస్ టీవీ సీరియల్స్ చేసింది. ఇక సోనియా పాత్రలో ఆమె ఎలా నటిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. యాత్ర 2లో సోనియా క్యారెక్టర్ ఎందుకు వస్తోంది అనే విషయం గురించి తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ఆధారంగా 'యాత్ర' రూపొందింది. ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ఆ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ ప్రజా నాయకుడిగా ఎలా ఎదిగాడో 'యాత్ర 2' చూపించనున్నారు. 2009 నుండి 2019 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిణామాలు కూడా యాత్ర 2లో హైలెట్ కానున్నాయి. 'యాత్ర' ఫిబ్రవరి 8, 2019న విడుదలైంది. ఇప్పుడు, 'యాత్ర 2' కూడా అదే తేదీ, ఫిబ్రవరి 8, 2024న విడుదలకు సిద్ధమవుతోంది. మరి ఈసారి ఎన్నికల వాతావరణం లో సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుందో చూడాలి.

# టీవీ నటి రేసీ గ్రీన్ లుక్

టీవీ నటి నియా శర్మ సిజ్లింగ్ లుక్స్ బోల్డ్ ఫ్యాషన్ సెన్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఈ భామ పలుమార్లు ఇన్ స్టా వేదికగా షేర్ చేసిన ఫోటోషూట్లు మతులు చెడగొట్టాయి. ఇప్పుడు మరోసారి ఇంటర్నెట్‌ను షేక్ చేసింది. నిజానికి నియా అభిమానులను ఆకట్టుకోవడంలో ఎప్పుడూ విఫలం కాదు. ఇప్పుడు దుబాయ్ బుర్జ్ ఖలీఫాలో తన వెన్యూని ది బెస్ట్ గా సద్వినియోగం చేసుకుంటోంది. ఇటీవల తన ఫ్యాషన్ గేమ్‌ను ఎలివేట్ చేసే హాటెస్ట్ ఫోటోషూట్ తో మతులు చెడగొట్టింది . నియా తన లేటెస్ట్ ఫోటోషూట్ ని షేర్ చేసి దానికి ఆసక్తికర క్యాప్షన్ ని ఇచ్చింది.``ఏమీ లేదు! నేను ప్రపంచంలోని టాప్‌లో ఉన్నాను (బుర్జ్‌ఖలీఫా.... 154వ అంతస్తు)'' అంటూ నియా ఆనందం వ్యక్తం చేసింది. ఈ బ్యూటీ లేత ఆకుపచ్చ బ్యాక్‌లెస్ డ్రెస్ ని ధరించి కనిపించింది. నియా దుబాయ్ వీధుల్లో చెప్పులు లేకుండా నడుస్తున్న ఫోటోల బంచ్ ను కూడా షేర్ చేసింది. నియా శర్మ 2010లో `కాళి ఏక్ అగ్నిపరీక్ష`తో టెలివిజన్ రంగంలోకి అడుగు పెట్టింది. ఏక్ హజారోన్ మే మేరీ బెహనా హై వంటి షోలతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంది. ఈ కార్యక్రమంలో క్రిస్టల్ డిసౌజా, కరణ్ థాకర్, కుశాల్ టాండన్ కూడా కీలక పాత్రల్లో నటించారు. రవి దూబే సరసన నటించిన జమై రాజా షోకి కూడా విపరీతమైన ప్రశంసలు పొందింది. నియా ఖత్రోన్ కే ఖిలాడీ -ఝలక్ దిఖలాజా వంటి రియాల్టీ షోలలో కూడా పాల్గొంది. గత నెలలో నియా పరిశ్రమలో తన 13 సంవత్సరాల వేడుకను జరుపుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఎమోషనల్ లెటర్ ని షేర్ చేసింది. ``టెలివిజన్ ప్రపంచంలో 13 అద్భుతమైన సంవత్సరాలు. అయ్యో! ఈ కేకులు పువ్వులు ప్రతి చిన్న పెద్ద సందర్భంలో.....! ఇవేవీ ఎప్పుడూ గుర్తుంచుకోలేదు లేదా లెక్కించ లేదు... అని తెలిపింది.



# కమల్‌హాసన్ ఆస్తులు అంత తక్కువా?



తెలంగాణ వీణ , సినిమా : భారతీయ దిగ్గజ నటుడు, లెజెండరీ కమల్ హాసన్ ఈరోజు తన 69వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అతడిపై మీడియాలో రకరకాల కథనాలు వేడెక్కిస్తున్నాయి. ముఖ్యంగా కమల్ హాసన్ కొన్ని వరుస పరాజయాల తర్వాత విక్రమ్ తో గ్రేట్ కంబ్యాక్ అయిన విధానం, అతడు జీవితాంతం సంపాదించిన ఆస్తుల గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. విశ్వనటుడు కమల్ హాసన్ నెట్ వర్త్ ఎంత? దశాబ్దాల పాటు కథానాయకుడిగా రాణించిన అతడు బిగ్ బాస్ హోస్ట్ గా కొనసాగుతూ ఎంత మొత్తం సంపాదించారు? ఎన్ని ఇల్లు, ఆస్తులు ఉన్నాయి? ఎన్ని కమర్షియల్ కాంప్లెక్సులున్నాయి? ఎన్ని లగ్జరీ కార్లు ఉన్నాయి? అంటూ అభిమానులు ఆరాలు తీస్తున్నారు. నిజానికి ఏ ఇతర స్టార్ తో పోల్చినా సినీరంగంలో చాలా చిన్న వయసు నుంచి కొనసాగుతున్న నటుడు కమల్ హాసన్. విలక్షణ నటుడిగా అతడు చేసినన్ని ప్రయోగాలు వేరొక హీరో చేయలేదు అంటే అతిశయోక్తి కాదు. నటవిశ్వరూపానికి మీనింగ్ అతడు. ఇటీవలే 'విక్రమ్' చిత్రంతో కమల్ హాసన్ బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టారు. ఆ సంవత్సరం భారతదేశంలోనే అత్యధిక వసూళ్లు చేసిన సినిమాలలో ఇది ఒకటిగా నిలిచింది. అంతేకాకుండా తమిళ బిగ్ బాస్ కొత్త సీజన్ కి హోస్ట్ గా వ్యవహరిస్తున్నాడు. కమల్ హాసన్ కి చెన్నై సహా తమిళనాడులో పలు అపార్ట్ మెంట్లు, సొంత ఇల్లు, విల్లాలు ఉన్నాయి. అలాగే లండన్ లో విలాసవంతమైన ఇల్లు ఉంది. ఉలగనాయగన్ గ్యారేజీలో హై-ఎండ్ కార్లు అరడజను పైగానే ఉన్నాయి. అతడు విలాసవంతమైన జీవనశైలిని కలిగి ఉన్నాడు. కమల్ హాసన్ ఇప్పటివరకూ కూడబెట్టిన ఆస్తులను పరిశీలిస్తే.. తన వద్ద రూ.131 కోట్ల విలువైన ఆస్తులు (స్థిర ఆస్తులు) ఉన్నాయని, ఇందులో రూ.17 కోట్ల విలువైన వ్యవసాయ భూమి ఉందని మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ చెన్నై నివాసంతో పాటు విలాసవంతమైన ఫాంటసీ ప్యాలెస్‌ను కలిగి ఉన్నారు. అక్కడ అతని పెద్ద కుటుంబం ఇటీవల ఒక గెట్-టుగెదర్ పార్టీలో కలుసుకున్నప్పటి ఫోటోలు వైరల్ అయ్యాయి. చెన్నైలో ఒక సొంత ఇల్లు ఉంది. అతను ఇటీవల తన అద్భుతమైన భవనాన్ని అధునాతన వసతులతో పూర్తిగా రీమోడలింగ్ చేయించాడు. GQ నివేదికల ప్రకారం, కమల్ హాసన్ మొత్తం చెన్నై రియల్ ఎస్టేట్ ఆస్తులు, అతని వాణిజ్య భవనాలు, ఇతర ఆస్తులు సహా మొత్తం 92.5 కోట్ల రూపాయల ఆస్తి విలువను కలిగి ఉన్నాడు. ఇతరత్రాలు అన్నీ కలుపుకుని 131 కోట్లు పైగా ఆస్తులను కమల్ హాసన్ కలిగి ఉన్నారు. ఇటీవల విక్రమ్ సక్సెస్ తర్వాత ఒక్కో సినిమాకి 30కోట్లు పైగా అందుకుంటూ ఆ సంపాదనను తన నికర ఆస్తికి అదనంగా జోడిస్తున్నాడని కూడా విశ్లేషిస్తున్నారు. కమల్ హాసన్ ఇటీవల సంతకాలు చేసిన ప్రాజెక్టుల నుంచి సుమారు 100 కోట్లు ఆర్జించాడని కూడా టాక్ ఉంది. ఇక విక్రమ్ సక్సెస్ తో తన పాత అప్పులన్నీ తీర్చేశాడు గనుక, ఇప్పుడు సంపాదించేదంతా బోనస్ అన్న చర్చా అభిమానుల్లో సాగుతోంది. నిజానికి నేటితరం హీరోలు, హీరోయిన్లు చాలా వేగంగా ఆస్తులను కూడబెడుతున్నారు. కోట్లాది రూపాయల ఆస్తులను సంపాదిస్తున్నారు. తెలివిగా రియల్ వెంచర్లు, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్లు తక్కువ కెరీర్ లోనే దీపిక పదుకొనే, అనుష్క శర్మ లాంటి స్టార్లు వందల కోట్ల ఆస్తులను ఆర్జించారు. కానీ కమల్ హాసన్ లాంటి స్టార్, సుదీర్ఘ కాలం పాటు నటుడిగా కొనసాగినా కానీ వారితో పోలిస్తే ఆర్జనలో వెనకబడ్డారని కూడా అభిమానులు విశ్లేషిస్తున్నారు. బహుశా కళాతృష్ణ తప్ప కమర్షియల్ మార్గంలో అతడు ఆలోచించలేదా? ఆస్తులను పెంచుకునే ప్రయత్నం చేయలేదా? అని కూడా ఒక సెక్షన్ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. కమల్ హాసన్ స్వాంకీ కార్ కలెక్షన్: కమల్ హాసన్ డీలక్స్ లెక్సస్ Lx 570 & BMW 730Ldతో సహా అనేక హై-ఎండ్ వాహనాలను కలిగి ఉన్నాడు, ఇవన్నీ అతని గ్యారేజీలో ఉన్నాయి. విలాసవంతమైన ఈ కార్ల మొత్తం విలువ రూ. 3.69 కోట్లు. ఇవేగాక ఖరీదైన యాక్సెసరీస్ ని కమల్ హాసన్ కలిగి ఉన్నారు.

# పవన్ సినిమాను పక్కన పెట్టేసిన స్టార్ డైరెక్టర్?

తెలంగాణ వీణ , సినిమా : హరీష్ శంకర్ ఓ సినిమా కోసం చాలా ఏళ్లు వెయిట్ చేస్తున్నాడు. మైత్రీ, పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో సినిమా ఎప్పుడో రావాల్సింది. కానీ ఎన్నో సమస్యలు, ఎన్నో వాయిదాలు, ఇంకెన్నో అడ్డంకులకు ఆ ప్రాజెక్ట్ గురవుతూనే ఉంది. భవదీయుడు భగత్ సింగ్ అంటూ కొత్తగా కథ రాసుకున్నాడు హరీష్ శంకర్. కానీ అది చివరకు ఉస్తాద్ భగత్ సింగ్ అయింది. విజయ్ తేరి సినిమా రీమేక్‌గా రానుంది. అయితే పోనీ ఆ రీమేక్ అయినా ట్రైంకు వస్తుందా? అని అభిమానులు అనుకున్నారు. కానీ వారికి ఎప్పటికప్పుడు నిరాశ ఎదురవుతూనే ఉంది. ఇక ఉస్తాద్ విషయంలో కొంత మంది అభిమానుల సలహాలు కూడా ఎక్కువయ్యాయి. వాటిపై హరీష్ శంకర్ తన స్టైల్లో కౌంటర్లు వేస్తూనే ఉన్నారు. పవన్ కళ్యాణ్ ఇతర చిత్రాలను త్వరగానే పూర్తి చేస్తున్నాడు. క్రిష్ హరిహర వీరమల్లు, హరీష్ శంకర్ ప్రాజెక్టులు



మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. ఈ రెండు చిత్రాల షూటింగ్ ఎప్పుడు పూర్తవుతాయో ఎవ్వరికీ తెలియడం లేదు.ఇక ఇప్పుడు ఎన్నికలు సమీపించాయి. ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ బిజీ కానున్నాడని తెలుస్తోంది. దీంతో ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తిగా వెనక్కి వెళ్లేలా కనిపిస్తోందట. అందుకే హరీష్ శంకర్ ఈ చిత్రాన్ని పక్కన పెట్టేసి రవి తేజతో మూవీ పట్టాలెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఈ మేరకు గత రెండ్రోజులుగా రూమర్లు చక్కర్లు కొడుతున్నాయి.

# 'ఔను.. కోహ్లీ స్వార్థ పరుడే'

తెలంగాణ వీణ , క్రీడలు : దక్షిణాఫ్రికాతో ఆదివారం (నవంబర్ 5) జరిగిన ప్రపంచకప్ మ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో 67 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన కోహ్లి 119 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అయితే విరాట్ చేసిన ఈ రికార్డు సెంచరీని కొందరు విమర్శిస్తున్నారు. సచిన్ రికార్డును సమం చేయడానికి విరాట్ కోహ్లీ నెమ్మదిగా బ్యాటింగ్ చేసాడని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. పాకిస్తాన్ మాజీ క్రికెటర్ హఫీజ్ కూడా విరాట్ కోహ్లీ రికార్డుల కోసమే ఆడుతున్నాడంటూ విమర్శించాడు. ఈ క్రమంలో కింగ్ కోహ్లీపై వస్తోన్న విమర్శలపై భారత మాజీ బౌలర్ వెంకటేష్ ప్రసాద్ కాస్త ఘాటుగా స్పందించాడు. ట్విట్టర్ వేదికగా విమర్శకులకు వ్యంగంగా సమాధానమిచ్చి అందరి నోళ్లు మూయించాడు. ' కోహ్లీ సెల్ఫిష్ అంటూ నెట్టింట వస్తోన్న స్వార్థం గురించిన సరదా కథలన్నీ విన్నాను. కోహ్లీ తన వ్యక్తిగత మైలురాళ్లపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నాడని విన్నాను. అవును.. కోహ్లీ నిజంగానే చాలా స్వార్థపరుడు. కోట్లాది మంది కలలను సాకారం చేయడంలో కోహ్లీ పూర్తిగా స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నాడు. ఎన్నో రికార్డులు సాధించినా, ఇప్పటికే ఆటను మెరుగుపర్చుకోవాలని నిరంతరం ప్రయత్నిస్తున్నప్పటికీ, కోహ్లీ నిజంగానే స్వార్థపరుడు. విజయానికి నిరంతరం కొత్త ప్రమాణాలను నిర్దేశించే స్వార్థపరుడు కోహ్లీ. జట్టు విజయాన్ని ఖాయం చేయడమే కోహ్లీకి అంత స్వార్థం. అవును కోహ్లీ నిజంగానే స్వార్థపరుడు' అంటూ ట్విట్టర్‌లో రాసుకొచ్చారు ప్రసాద్. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ చూసి విరాట్ అభిమానులు కూడా తెగ సంతోషపడిపోతున్నారు. ఈ ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై సెంచరీ చేసిన కోహ్లీ.. ఆస్ట్రేలియాపై 85, న్యూజిలాండ్‌పై 95, శ్రీలంకపై 88 పరుగులు చేశాడు. ఈ మూడు సందర్భాల్లో, కోహ్లి తన సెంచరీ వైపు నెమ్మదిగా బ్యాటింగ్ చేసినందుకు చాలా మంది విమర్శకులకు టార్గెట్‌గా మరాడు. అతను జట్టు ప్రయోజనాల కోసం కాకుండా వ్యక్తిగత రికార్డుల కోసం ఆడుతున్నాడని కొందరు వాదించారు. నిన్న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో అతను 119 బంతుల్లో సెంచరీ చేయడంతో ఈ విమర్శలు మరింత తీవ్రమయ్యాయి. ఈ ఇన్నింగ్స్‌లో కోహ్లి ఒక్క సిక్సర్ కూడా కొట్టలేదనేది కూడా కొందరి వాదన. నిజానికి కోహ్లీ ప్రశాంతంగా బ్యాటింగ్ చేయడానికి ఈడెన్ గార్డెన్ పిచ్ కూడా ప్రధాన కారణం. ఎందుకంటే ఈడెన్ గార్డెన్ పిచ్ బౌలర్లకు బాగా సహకరిఇస్తుంది. బంతి పాతదయ్యే కొద్దీ పిచ్‌నెమ్మదించింది. దీంతో బ్యాటర్లకు పరుగులు చేయడం కాస్త కష్టంగా మారింది. భారత్ బ్యాటింగ్ తర్వాత దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేయడమే ఇందుకు తాజా ఉదాహరణ. ఫామ్‌లో ఉన్న ఆఫ్రికన్ బ్యాటర్లందరూ ఇలా వచ్చి అలా వెళ్లారు. ఫలితంగా జట్టు మొత్తం కేవలం 83 పరుగులకే ఆలౌటైంది. ఈ పిచ్‌పై పరుగులు చేయడం చాలా కష్టమని కెప్టెన్ రోహిత్ శర్మ కూడా మ్యాచ్ అనంతరం చెప్పాడు.





# వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియా × ఆఫ్ఘనిస్థాన్

తెలంగాణ వీణ , క్రీడలు : భారత గడ్డపై జరుగుతున్న వరల్డ్ కప్ లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు అంచనాలకు మించి రాణిస్తోంది. ఇవాళ ఆస్ట్రేలియాతో తలపడుతున్న ఆఫ్ఘనిస్థాన్ అన్ని రంగాల్లో సత్తా చాటుతోంది. 292 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో దిగిన ఆసీస్ ను ఆఫ్ఘన్ బౌలర్లు వణికించారు. నవీనుల్ హక్ 2, ఒమర్జాయ్ 2 వికెట్లతో ఆసీస్ టాపార్డర్ ను కకావికలం చేశారు. వీరిద్దరి బౌలింగ్ తో ఆసీస్ 49 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన ఆసీస్ ను లబుషేన్, మ్యాక్స్ వెల్ జోడీ ఆదుకునేందుకు ప్రయత్నించింది. అయితే, లబుషేన్ (14) రనౌట్ కావడంతో కంగారూలు ఐదో వికెట్ కోల్పోయారు. ప్రస్తుతం ఆసీస్ 15 ఓవర్లలో 5 వికెట్లకు 73 పరుగులు చేసింది. మ్యాక్స్ వెల్ (12 బ్యాటింగ్), స్టొయినిస్ (1 బ్యాటింగ్) ఆడుతున్నారు.






# వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ కెప్టెన్ ఔట్

తెలంగాణ వీణ , క్రీడలు : బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ 2023 ప్రపంచకప్ నుంచి నిష్క్రమించాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన షకీబ్ అల్ హసన్ ఈ టోర్నీకి దూరమయ్యాడు. షకీబ్ వేలికి గాయమైనట్లు బంగ్లాదేశ్ టీమ్ ఫిజియో తెలియజేశారు. ఢిల్లీలో మ్యాచ్ ముగిసిన తర్వాత అతడి వేలికి ఎక్స్ రే చేయగా అందులో ఫ్రాక్చర్ కనిపించింది. ఈ గాయం కారణంగా షకీబ్ బంగ్లాదేశ్ చివరి లీగ్ మ్యాచ్‌లో ఆడలేదు. బంగ్లాదేశ్ తన చివరి లీగ్ మ్యాచ్‌ని నవంబర్ 11న ఆస్ట్రేలియాతో ఆడాల్సి ఉంది. షకీబ్ అల్ హసన్ వివాదాలలోకి వచ్చి ఉండవచ్చు. కానీ, అతను ఖచ్చితంగా శ్రీలంకపై బంగ్లాదేశ్‌ను విజయం వైపు నడిపించాడు. బంగ్లాదేశ్ విజయానికి 280 పరుగులు చేయాల్సి ఉండగా, కెప్టెన్ షకీబ్ 65 బంతుల్లో 82 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అయితే, ఈ మ్యాచ్‌లో అతని వేలికి గాయం కావడంతో రాత్రి మ్యాచ్ ముగిసిన తర్వాత అతని వేలిని పరిశీలించగా అది ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. ఇప్పుడు షకీబ్ అల్ హసన్ 4 నుంచి 6 వారాల పాటు ఆడలేడు. ఈ టోర్నీ కెప్టెన్‌గా, ఆటగాడిగా షకీబ్ అల్ హసన్‌కు చాలా చెడ్డదిగా మారింది. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఆటగాడు తప్పుడు కారణాలతో వెలుగులోకి వచ్చాడు. ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక జట్టు ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్‌తో షకీబ్ అల్ హసన్ టైమ్ అవుట్ చేయాలంటూ అప్పీల్ చేశాడు. ఆ తర్వాత ఈ ఆటగాడు వివాదాస్పద రీతిలో ఔటయ్యాడు. మాథ్యూస్‌కు సమయం ఇచ్చిన తర్వాత, క్రికెట్ నిపుణులు, అభిమానులు ఈ ఆటగాడిని చాలా ట్రోల్ చేస్తున్నారు.